# మౌనసాక్షి

● తమనంపూడి సూర్యనారాయణరెడ్డి ●

**బయట సన్నటి వాన తుంపర మొదలయ్యింది. రివ్వున వీస్తున్న చల్లగాలి కిటికీలోంచి దూసుకొచ్చి, మెల్లగా మా శరీరాలను స్పృజించి, తీయటి ఊహలను రేపుతున్నది.**

పగలంతా సెగలు కక్కిన వృక్షాలు, ప్రకృతి కాంత ఒడిలో పరవశంతో ఆడుకుంటున్నాయి. ఏకటి నిశ్శబ్దాన్ని ఛేదించుకుంటూ, ముందుకు సాగిపోతున్నది గోదావరి ఎక్స్‌ప్రెస్. ఇటువంటి సమయంలో వేడివేడి పకోడి తింటూ, వెచ్చటి కాఫీ సిప్ చేస్తూ, వెల్లకిలా పండుకుని, ఏ కృష్ణశాస్త్రి కవిత్వమో, ఏ కీట్సు పొయెట్రో చదువుకుంటుంటే కలిగే అనుభూతే వేరుగా ఉంటుంది. నా ఊహకు నాకే నవ్వొచ్చింది. ప్రక్కకు చూసాను. నాలాగే మా గోపాలం కూడా ఏవో ఊహాలోకాల్లో విహరిస్తున్నట్టున్నాడు. ఆ సెకండు క్లాస్ కూపేలో నాతో ఉన్న సహచరుడు వాడొక్కడే. ఏదో స్టేషన్ వచ్చినట్టుంది. రైలు కొంచెం స్లో అయ్యింది. స్టేషన్ పేరు చూద్దామని కిటికీ ఎత్తి చూసాను ఏదో చిన్న స్టేషన్. పేరు దూరంగా అర్థం కావటం లేదు.

"ఎక్స్‌క్యూజ్ మీ, దట్ సీట్ వాజ్ రిజర్వ్‌డ్ ఫర్ మీ" అన్న పదంతో ఉలిక్కిపడి చూసాను. ఎవరో అమ్మాయి. సుమారు పదిహేడు, పద్దెనిమిది ఏండ్లు ఉంటాయేమో? తన విశాలనయనాలతో చిందులు వేస్తూ, చిరునవ్వును చిందిస్తూ అన్నదామె. "ఇట్స్ ఆల్ రైట్. సిట్ దేర్ ప్లీజ్" అన్నాను నా కాళ్ళను ఆ సీటు పై నుంచి తీసేస్తూ. ఆ అమ్మాయి సూట్ కేసు తెరచి, దానిలోంచి ఒక పుస్తకం తీసి, చదవటంలో నిమగ్నమైపోయింది.

"జున్నుముక్క లాగుంది గురూ. ఓ నైటు గడిపితే చాలు జన్మధన్యమైపోద్ది" మెల్లగా నా చెవిలో గొణిగాడు గోపాలం.

నాకు చిరాకెత్తింది. ఎప్పుడూ అదే బుద్ధి వెధవకి.

"నోర్ముయ్" అన్నాను మెల్లగా. వాడికి, నాకూ ఆ విషయంలో ఎప్పుడూ పరిపడదు.

ఏవిట్రా నైతిక విలువలంటే? అవి నీలాంటి చేత కాని వాళ్ళు పలికే చిలుక పలుకులు అంటూ అడ్డంగా వాదిస్తాడు వాడు. వాడికి తోడు వాడి వాదనను సమర్థించే మా మరో మిత్రుడు వర్మ. అనవసరంగా వాదించి, గొడవలు పెట్టుకోవటం యిష్టంలేక, వీలయినంత మౌనంగా ఉంటాను నేను.

"అది ఈ వారం వీక్లీనాండీ?" సంభాషణను ప్రారంభిస్తూ అన్నాడు మా గోపాలం.

"అవునండి" అందామె. సుమారు అయిదడుగుల ఆరంగుళాల ఎత్తు. ఆ ఎత్తుకు తగ్గ లావు. వింతకాంతితో మెరిసే నయనాలు, చిరు నవ్వులు చిందాడే చిన్న బుగ్గలు, పల్చటి పంజాబీ డ్రస్సులోంచి పలుకరిస్తున్న పరువాలు, బలమయిన పిరుదులు, తెల్లటి పాదాలు, పైగా బాబ్డ్ హెయిర్. 'షి ఈజ్ టోటల్లీ బ్యూటీఫుల్' అనుకున్నాడు మనస్సులో.

"మీరు ఎక్కడి వరకూ వెళ్తారు" మా గోపాలం గాడి రెండో ప్రశ్న.

"హైదరాబాదు వరకూ" అలవోకగా చూస్తూ అందామె.

"మరి మీరెక్కడికి?" అడిగిందామె.

"మేమూ హైదరాబాదే. అన్నట్టు అర్ధరాత్రి ఒంటరిగా బయల్దేరారేమిటి? రోజులు బాగా లేవు కదా" సంభాషణను ఏదో రకంగా సాగదీయాలని మావాడి ఉద్దేశ్యం.

"ఆ" అంది ఆమె తేలిగ్గా తీసేస్తూ.

"మీలాంటి బ్యూటీఫుల్ గాళ్ప్ రాత్రి ప్రయాణాన్ని ప్రిఫర్ చెయ్యకూడదు" బ్యూటీఫుల్ అన్న పదాన్ని వత్తిపలుకుతూ అన్నాడు గోపాలం.

ఎక్కడ తగలాలో, అక్కడ తగిలిందా బాణం. సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి.

"నాకన్నా అందమయిన వాళ్ళు ఎంతో మంది

● ● ●

**ఆ ప్రశంసతో ఆమె హృదయం ఆనందంతో ఎగిసిపడింది.**

● ● ●

ఉంటారు. వాళ్ళంతా ప్రయాణం చెయ్యటం లేదూ''

ఆమె రెస్పాన్సు మావాడిలో సరిక్రొత్త ఉత్సాహాన్ని నింపినట్టుంది.

''నో. నో. బ్యూటీఫుల్స్ ఆర్ దేర్. బట్ యు ఆర్ యిన్ దేర్'' అన్నాడు తనకొచ్చిన కవిత్వాన్ని వల్లిస్తూ. ఏరా అన్నాడు నా వైపు తిరిగి. అవునన్నట్టు తలూపక తప్పలేదు నాకు.

ఈ ప్రశంసతో ఆమె హృదయం ఆనందంతో ఎగసిపడింది. వేడి ఉశ్వాసాలతో నాసిక నవ్యతను సంతరించుకుంది.

''మీరు నన్ను మరీ పొగిడేస్తున్నారు''అందామె ఆప్యాయంగా మావాడి వంక చూస్తూ.

''అసలు నన్నడిగితే ఈ ఇండియాలో సగం మందికి ఎలా వుండాలో తెలియదు అంటాను. గంగిరెద్దులా ఆరుమూరల చీరకట్టుకుని, అమ్మోరులా బొట్టు పెట్టుకుంటారు. మీరు చూడండి ఎంచక్కా చిన్న బొట్టు పెట్టుకుని, బాబ్డ్ హెయిర్‌తో, పంజాబీ డ్రస్‌తో చూడముచ్చటగా, లవ్లీగా ఉన్నారు'' అన్నాడు గోపాలం.

''థైంక్యూ వెరిమచ్'' అందామె.

నేనక్కడ అనవసరం అనిపించి, కూపే బయటికి వచ్చాను. ఓ పావుగంటకు గోపాలం నా దగ్గరకు వచ్చి ''సారీరా! మేము హైదరాబాద్ రావటం లేదు. విజయవాడలో దిగి పోతాము'' అన్నాడు నసుగుతూ.

''అంటే'' అన్నాను ఆశ్చర్యంగా.

''నీ కెందుకురా? నీదసలే హనుమాన్ భక్తితత్వము. శ్రీరామనీతి సూత్రము. మేమిద్దరం ఆ సుఖం....'' అన్నాడు పల్లికిలిస్తూ. ఆ నవ్వుకు అర్థం నాకు తెలుసు.

●●●

# 'షి ఈజ్ టోటల్లీ బ్యూటీఫుల్!'

●●●

వాళ్ళిద్దరూ విజయవాడలో దిగిపోయారు.

★★★★

ముద్దబంతి పువ్వుల్లాంటి యిద్దరమ్మాయిలు మా ముందు నడుస్తున్నారు.

వర్మ నేను వాళ్ళ వెనుక నడుస్తున్నాము.

కళ్ళతోటే అందార్నీ జుర్రుకుంటూ, వాళ్ళ అంగాంగ సౌష్టవాలను, అవయవసంపదలను అతి నెమ్మదిగా వర్ణించి తృప్తి పడుతున్నాడు వర్మ.

''ఏరా! నీ బుద్ధి ఎప్పుడు మారుతుంది'' కోపంగా, విరాగ్గా అడిగాను. అసలు మేము సిన్మాకని బయల్దేరాము. ఈ గొడవలో సిన్మాదాటి పోతుందేమో అని నా బాధ.

''ఏదో నేత్రానందం గురూ! వయస్సులో ఉన్నాం కదా'' నవ్వుతూనే అన్నాడు వర్మ.

''అన్నట్టు వీళ్ళు కూడా సిన్మాకే అనుకుంటా గురూ'' వాళ్ళు సిన్మాహాలు వైపు నడవటం చూసి అన్నాడు వర్మ.

''అవును'' అన్నాను నేను.

''ఈవేళ నేను టిక్కెట్టు తీస్తాలే'' అన్న వర్మ మాటతో స్పృహ తప్పినంతపనయింది నాకు. వాడెప్పుడు ఎదుటి వాళ్ళనెత్తి మీద రుద్దేరకం. అందుకే ఆశ్చర్యంతో చూస్తుండిపోయాను.

''సారీ రా! టిక్కెట్లు దొరికినవి గాని సీట్లు ఒకచోట కాదు'' అన్నాడు టిక్కెట్లుతెస్తూ.


''యిట్స్ ఆల్ రైట్''అంటూ వాడి చేతిలో ఒక టిక్కెట్టు తీసుకో బోయాను.

''ఒరే! ఒరే అది కాదురా. యిది తీసుకో'' అని వేరే టిక్కెట్టు యిచ్చాడు నాకు.

''కష్టపడి సంపాయించానీ టిక్కెట్టు'' అన్నాడు.

హాలులోనికి వెళ్ళాకాగాని, వాడి మాటలకర్థం నాకు తెలియలేదు. వాడి సీటు ఆ అమ్మాయిలిద్దరిలో ఎర్రగా వున్న అమ్మాయి ప్రక్కన ఉంది. నా సీటు కరెక్టుగా వర్మకు, ఆ అమ్మాయికి మధ్యన ఉంది కాకుంటే వెనుకలైనులో ఉంది.

సిన్మా మొదలయింది. చాలా సీరియస్‌గా నడుస్తున్నది. హీరోయిన్ స్నానం చేస్తున్నది. కెమేరా ఆమె పాదాల దగ్గర మొదలయ్యి నున్నగా బలమయిన స్తంభాల్లా ఉన్న పిరుదుల వరకూ వచ్చి ఓ క్షణం ఆగింది. మరలా కెమేరా పై నుంచి మొదలైనున్నటి నాసికను, ఎర్రటి దొండపండులాంటి పెదాలను, బలంగా పుష్టిగా ఉన్న జబ్బలను సృజించి, మెల్లగా పగం సెక్సీగా ఉన్న వక్షోజాల వైపు సాగుతున్నది. అంతలో హీరోగారు పొరపాటుగా ఆ రూములోనికి వచ్చాడు. ఆమెనలా చూసి వివశుడై ఆమెనలాగే అల్లుకుపోతూ, అణువణువూ





## జి.వి. కొత్త చిత్రాలు

మణిరత్నం సోదరుడు జి. వెంకటేశ్వరన్ గతంలో పబ్లిక్ ఇష్యూ ద్వారా షేర్లను సినిమా అభిమానులకు జారీ చేశారు. ఇప్పుడు షేర్ మార్కెట్ వడిపోయింది. దరిమిలా జి.వి. పబ్లిక్ ఇష్యూకి డిమాండ్ తగ్గింది. నాయకన్, దళపతిల తర్వాత ఇప్పుడు నాలుగు చిత్రాల్ని నిర్మిస్తున్న జి.వి. వాటిని తెలుగులోకి డబ్బింగ్ కూడా చేస్తున్నట్లు చెప్పారు.

- మానేపల్లి సంపత్‌బాలకృష్ణ.

సృజిస్తూ, ఏవేవో వేస్తున్నాడు. అదోరకం తమకంతో ఆమె పెదాలు కదులుతున్నాయి. హాలంతా వేడినిట్టూర్పులు విడుస్తున్నారు. ఏదో చప్పుడయి, నా ఎదుట సీటు వైపు చూసాను. మా వర్మ ప్రక్క ఆమె మెడమీద నుంచి మెల్లగా క్రిందికి పాకుతున్నది. ఆ అమ్మాయి గమనించినట్టులేదు. ఆమె గమనిస్తే...... నాకు వెన్ను జలదరించింది.

నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ హీరో 'ఐలవ్‌యూ' అంటున్నాడు హీరోయిన్ స్థనద్వయానికి తల ఆన్చుతూ. 'ఐటూ' అందామె. తక్షణం ఆమె వంటి మీద టవల్ ఆమె పాదాలపై ఉంది.

ఇటువైపు చూసాను. మా వర్మ సిన్మాచూడకుండా, తన వేలిని బలంగా ముందుకు కదుపుతూ, ఆమెచెవిలో చెపుతున్నాడు. ఆమె ఆనందంతో తలను వెనక్కి వాల్చి, ఏదో అనుభూతిని పొందుతున్నది. యింతలో కరెంటు పోవటం. యింటర్వెల్ యివ్వటం జరిగిపోయాయి.

"నేను యింటికి వెళ్తున్నానురా" యింటర్వెల్‌లో అన్నాడు వర్మ.

"నిజం చెప్పు యింటికా?" అన్నాను నేను.

"కాదనుకో, అయినా నీవు రావు కదా! నీ రూటే సెపరేటు" అన్నాడు వాడు.

నాకెందుకో ఆమె ముఖాన్ని పరిశీలనగా చూడాలన్పించింది.

★★★★

కాలగర్భంలో మరో అయిదు సంవత్సరాలు గడిచిపోయాయి. 'సద్దాం' పుణ్యమా అని కువాయిట్‌తో ఈ అయిదేళ్ళ అనుబంధాన్ని తెంచుకుని, యిండియా వచ్చి, వాలిపోయాను. ఈ అయిదేళ్ళలోనూ నా మిత్రులిద్దరికి ఉద్యోగాలు రావటం గోపాలానికి పెండ్లి అవ్వటం కూడా జరిగిపోయాయి. గోపాలం పెండ్లికి నాకు యిన్విటేషన్ పంపినా, ఇండియా రావటానికి నాకు సెలవు దొరకలేదు.

ఇండియా వచ్చాకా వాళ్ళిద్దరిని చూడాలన్పించింది. గోపాలం ఎడ్రసు నాకు తెలుసు. వర్మ ఎడ్రసు తెలియదు. అందుకే తననూ, వర్మను చూడాలనుకుంటున్నట్టు, వర్మ ఎడ్రసు తెలియచేయమని మా గోపాలానికి లెటరు వ్రాసాను. సమాధానం కూడా వెంటనే వచ్చింది.

డియర్ ఆనంద్

నీ ఉత్తరం అందినది. వెంటనే బయల్దేరి హైదరాబాదు రా. మన వర్మకు కూడా హైదరాబాదు ట్రాన్స్‌ఫర్ అయ్యిందట. నిన్ననే లెటర్ వ్రాసాడు వాడు సతీసమేతంగా వచ్చే శుక్రవారం హైదరాబాదు వస్తున్నాడు. అన్నట్టు నీకు తెలియదు కదూ! వర్మకు ఈ మధ్యనే పెండ్లి అయ్యింది. అఫ్‌కోర్స్ పెండ్లికి నేను వెళ్ళలేదు. నేను ఆ టైములో ఢిల్లీలో ట్రయినింగులో ఉన్నాను. మిగిలిన వన్నీ ప్రత్యక్షంగా మాట్లాడుకుందాము.

నీ రాక కోసం ఎదురు చూసే నీ గోపాలం

★★★★

"ప్రభా! వీడే నా బెస్ట్ ఫ్రెండ్ ఆనంద్. కువాయిట్‌లో ఉంటున్నాడని చెప్పానే" తన భార్యకు పరిచయం చేస్తూ చెప్పాడు గోపాలం.

"నమస్తే" అందామె. ఉలిక్కిపడ్డాను.

"మిమ్మల్ని ఎక్కడో...." మదిలో పాత జ్ఞాపకం ఫ్లాషయి, షాక్ కొట్టినంత పనయింది నాకు. ఆమె పరిస్థితి కూడా నాలాగే ఉన్నట్టుంది. కొంచెం భయం కూడా ఆ కళ్ళలో కన్పడింది. కళ్ళతోటే కరుణించమని వేడుకుంటున్నది.

"ఏమిట్రా ప్రభ నీకు యింతకు ముందే తెల్సా?" ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు గోపాలం.

"ఒక్కసారి థియేటర్‌లో...."

"టిక్కెట్టు తీసిపెట్టమంటే తీసానంతే" నా మాట పూర్తి కాకముందే ఆమె అంది.

"అవునురా. లేడీస్ అయితే టిక్కెట్లు ఈజీగా దొరుకుతాయి అని ఈవిడను రిక్వెస్టు చేసాను' ' అబద్ధాన్ని అందంగా చెప్పేసాను ఆపద్ధర్మంగా. కానీ నాకు భయంగానే ఉంది. సాయంత్రం వర్మ వస్తే, వచ్చి చూస్తే ఏమవుతుందో అనుకున్నాను.

"అవునురా! మీ పెండ్లికి వర్మ రాలేదా" అనుమానంగా అడిగాను.

"రాలేదురా వాళ్ళ బామ్మ అప్పుడే చచ్చిపోయిందట. అందుకని రాలేదట. అలాగని లెటర్ వ్రాసాడు" చెప్పాడు గోపాలం.

"పాపం గోపాలం" అనుకున్నాడు మనస్సులో

సాయంత్రం వర్మ రానే వచ్చాడు. రాగానే వేరే షాక్ యిచ్చాడు.

"ఈవిడే మామిసెస్స్ అక్షిత" అని వర్మ అన్నప్పుడు, నాకు కాళ్ళు చేతులు ఆడటం మానేసాయి. ఆ అమ్మాయి గోపాలం కూడా అలాగే ఉన్నారు. ఆమె ఆ రోజు ట్రయిన్‌లో కలిసినామె.

★★★★

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?" వంటరిగా కూర్చున్న నాతో అన్నాడు గోపాలం.

"ఏమీ లేదురా" వీలయినంతగా నవ్వటానికి ప్రయత్నిస్తూ అన్నాను.

"నీవు ఏమి ఆలోచిస్తున్నావో నాకు తెలుసు. వర్మ భార్య గురించి కదూ" అన్నాడు సూటిగా పాయింట్‌కు వస్తూ.

"అవునురా. నీకు గుర్తుందిరా? మనం ముగ్గురం తరచూ వాదించుకునే వాళ్ళం. నైతిక విలువలు గురించి. అప్పుడు మీరిద్దరూ ఏమనే వాళ్ళురా? నాలాంటి వాతకాని వాళ్ళు మాట్లాడే విలుక పలుకలని కదూ!"

"నిజమే. అప్పుడు అర్ధం కాలేదు. అయినా భగవంతుడు నాకన్యాయం చెయ్యలేదు. నేనెలాంటివాడినయినా, ఉత్తమమైన భార్య నిచ్చాడు. ఏమంటావు?" అన్నాడు అలవాటుగా.

"అవునన్నట్టు తలూపాను నవ్వుతూ.

వాడికి తెలియదు పాపం. పదినిమిషాల క్రితం యివే డైలాగులు కాస్త తేడాతో వర్మ నాతో అన్న సంగతి.

అన్నీ తెలిసిన నేను, నిజం చెప్పి వాళ్ళ పచ్చని సంసారాలను పాడుచెయ్యలేను. అందుకే "మౌన సాక్షి"గా మిగిలిపోయాను. ◆